దరఖాస్తు ఫారాలు విక్రయిస్తే చర్యలు

బెల్లంపల్లి, డిసెంబర్ 30: ప్రజాపాలన దరఖాస్తులను జిరాక్స్ సెంటర్లు, ఇంటర్నెట్ సెంటర్ల నిర్వాహకులు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్ భుజంగరావు హెచ్చరించారు. బెల్లంపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో కౌంటర్ల వద్ద ఉచితంగానే దరఖాస్తులను అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

నియామకం

కాదాసి రవీందర్

శ్రీరాంపూర్, డిసెంబర్ 30 : బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) పెద్దపల్లి పార్లమెంట్ ఇన్‌చార్జిగా శ్రీరాంపూర్‌కు చెందిన బీఎస్పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కాదాసి రవీందర్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ప్రకటించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంట్ పరిధిలోని 7 నియోజకవర్గాల్లో బీఎస్పీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

పత్తి కొనుగోళ్లు బంద్

బెల్లంపల్లి, డిసెంబర్ 30: బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో జిన్నింగ్ మిల్లుల వద్ద నిర్వహిస్తున్న పత్తి కొనుగోళ్లను సోమవారం నుంచి వచ్చే నెల 5 వరకు నిలిపివేస్తున్నట్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి ఎస్.భాస్కర్ తెలిపారు. తాండూర్ మండలం రేపల్లెవాడలోని శ్రీరామ కాట్స్, మహేశ్వరి జిన్నింగ్ మిల్లుల్లో పత్తి నిలువలు పేరుకుపోవడంతో కొనుగోళ్లు నిలిపివేసినట్లు పేర్కొన్నారు. రైతులు గమనించి పత్తిని జిన్నింగ్ మిల్లుల వద్దకు తీసుకురావద్దని సూచించారు. తిరిగి 6న కొనుగోలు చేస్తామని వెల్లడించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
OWN BUSINESS OFFER
★18-28 సం॥ల యువతీ యువకులకు Rs. 49,000/- ల స్వల్ప పెట్టుబడిలోనే లోకల్ ఫ్రాంచైజీతో పర్మినెంట్ బిజినెస్ ఆదాయం. మల్టీసర్వీసెస్+ట్రైనింగ్+డైలీ సపోర్ట్ @ 15 సం॥ల నమ్మకమైన సర్టిఫైడ్ సంస్థ W.W.I-Hyd. Ph: 9908743603.
NT-2580-All

పాస్‌పోర్ట్ పోయినది
నేను కామాజి నరేష్ తండ్రి రాజేశ్వర్ నివాసం: ఇ.నెం. 1-13 గ్రా॥ బిలావర్‌పూర్, మం: ఖానాపూర్, జి: నిర్మల్, తెలంగాణ. నా యొక్క పాస్‌పోర్ట్ నెం. R2046027 గలది. తేది: 01.10.2023 బిలావర్‌పూర్ గ్రామం నుండి ఖానాపూర్‌కు బైక్ పై ప్రయాణించగా ఎక్కడో పడిపోయినది. ఎవరికైన దొరికినచో సంప్రదించండి.
సెల్ : 9963463457

CHANGE OF NAME
★I, ANGOLLA SAYA REDDY, S/o. RAJA REDDY, R/o. H.No.3-46, Kamol, Bhainsa, Nirmal changed my surname/Name as VANGA SAYA REDDY
NTZ-318867

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, కరీంనగర్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

బెల్లంపల్లి : అరవింద్ గ్యాస్ ఏజెన్సీ వద్ద బారులు తీరిన వినియోగదారులు

చెన్నూర్ పట్టణంలో..

మంచిర్యాలలో ఈ-కేవైసీ కోసం బారులు తీరిన మహిళలు

'ఈ-కేవైసీ' తిప్పలు..

- గ్యాస్ ఏజెన్సీల వద్ద బారులు తీరుతున్న మహిళలు
- గంటల తరబడి పడిగాపులు

బెల్లంపల్లి/తాండూర్/చెన్నూర్/జన్నారం, డిసెంబర్ 30: బెల్లంపల్లి పట్టణంలో శనివారం అరవింద్ గ్యాస్ ఏజెన్సీ వద్ద గ్యాస్ కనెక్షన్ ఈ-కేవైసీ కోసం వినియోగదారులు బారులు తీరారు. సిలిండర్‌కు సంబంధించిన సురక్ష పైప్ కోసం రూ. 200, మ్యాన్ చెకింగ్ పేరిట మరో రూ.200 వసూలు చేస్తున్నారని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్యాస్ కనెక్షన్‌లో పేరు మార్పునకు రూ. 200 తీసుకోవాల్సి ఉండగా ఏకంగా రూ.1300 తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ-కేవైసీ ఉచితం అనుకొని ప్రయాణ చార్జీల వరకు తెచ్చుకున్న వారికి ఇక్కడ డబ్బులు అడుగుతుండడంతో తమ పరిచయస్తుల వద్దకు డబ్బులు తీసుకువచ్చి చెల్లిస్తున్నారు. తాండూర్‌ని హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయానికి పలు గ్రామాలకు చెందిన వినియోగదారులు పెద్దఎత్తున గ్యాస్ కార్యాలయానికి పని వేళలకు ముందే తరలివచ్చి బారులు తీరారు. చెన్నూర్, కోటపల్లి, వేమనపల్లి మండలాలకు సంబంధించి చెన్నూర్ పట్టణంలో ఒక్కటే హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ ఉంది. ఈ- కేవైసీ కోసం వివిధ మండలాలకు చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో బారులు తీరారు. జన్నారం మండల కేంద్రంలోని భారత్ గ్యాస్ ఆఫీస్ వద్ద వినియోగదారులు బారులు తీరారు.

అల్ఫోర్స్‌లో న్యూ ఇయర్ వేడుకలు

నృత్యం చేస్తున్న అల్ఫోర్స్ విద్యార్థులు

మంచిర్యాల అర్బన్, డిసెంబర్ 30 : పట్టణంలోని బైపాస్ రోడ్‌లో గల అల్ఫోర్స్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆవరణలో శనివారం ముందస్తు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. న్యూ ఇయర్ కేక్‌ను కట్ చేశారు. ప్రిన్సిపాల్ స్రవంతి మాట్లాడుతూ చైర్మన్ వీ నరేందర్ రెడ్డి ఆదేశాల మేరకు విద్యార్థులకు చదువుతోపాటు ఆటలు, పాటలు, కళలపై ఆసక్తి పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు వారాంతపు వినోద కార్యక్రమాలకు సైతం నిర్వహిస్తూ వారిలోని ప్రతిభను వెలికితీస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కోటపల్లి ప్రభుత్వ పాఠశాలలో..

కోటపల్లి, డిసెంబర్ 30 : కోటపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలను ముందస్తుగా నిర్వహించారు. హెచ్ఎం అంజన్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, ఉమాదేవి, సుజాత, సీఆర్పీ సంపత్, ఐఈఆర్‌టీ కృష్ణవేణి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కోటపల్లి : ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కేక్ కట్ చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఉత్సాహంగా మిమ్స్ కళాశాల కల్చరల్ డే

నృత్యం చేస్తున్న విద్యార్థిని

మంచిర్యాల అర్బన్, డిసెంబర్ 30 : మిమ్స్ జూనియర్ కళాశాల కల్చరల్ డే వేడుకలను శని వారం ఎన్‌వీ రావు గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. గత ఏడాది రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన, మెడిసిన్, వెటర్నరీ, ఐఐటీ ర్యాంకులు సాధించిన వారికి, నేషనల్ లెవల్ స్పోర్ట్స్‌లో బంగారు పతకాలు సాధించిన వారికి మెమొంటోలు, మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ టీ శ్రీనివాస రాజు, ప్రెసిడెంట్ పీ ఉపేందర్ రెడ్డి, డైరెక్టర్లు శ్రీధర్ రావు, విజయ్ కుమార్, ప్రిన్సిపాల్ పీ శైలజ, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతిభ చాటిన విద్యార్థులకు మెమొంటోలు అందజేస్తున్న కళాశాల యాజమాన్యం

భీమారం అడవుల్లో పులి సంచారం

- ఆందోళనలో రైతులు

భీమారం, డిసెంబర్ 30 : భీమారం మండలంలోని అడవుల్లో పులి సంచరిస్తున్నట్లు తెలిసింది. రెండు రోజులుగా ఇక్కడే ఆవాసం ఏర్పాటు చేసుకొని బూర్గుపల్లి, గొల్లవాగు, పెద్దవాగు, అర్కపల్లి పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్నది. దట్టమైన అడవులు, నీటి వసతి ఉండడంతో పులి సంచరించే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. 15 రోజులకోసారి ఇటు వైపు పులి వస్తుండడంతో అర్కపల్లి, పెద్దవాగు, గొల్లవాగు బూర్గుపల్లి శివారు ప్రాంతాల రైతులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు మాత్రం పులి సంచారం సమాచారాన్ని గోప్యంగా ఉంచుతున్నారు.

ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా చూడాలి

- బెల్లంపల్లి మండల పరిషత్ సమావేశంలో అధికారులపై ఎంపీటీసీల ఆగ్రహం

అభివృద్ధి పనులను వివరిస్తున్న ఎంపీవో శ్రీనివాస్

బెల్లంపల్లిరూరల్, డిసెంబర్ 30: మండలంలోని ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని చాకేపల్లి, ఆకెనపల్లి ఎంపీటీసీలు ముడిమడుగుల మహేందర్, పీ సుభాష్‌రావు సమావేశంలో ఆరోపించారు. మండల సర్వసభ్య సమావేశం శనివారం ఎంపీపీ గోమాస శ్రీనివాస్ అధ్యక్షతన మండలపరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. అనంతరం పలువురు సభ్యులు మండలంలోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వివిధ శాఖల నివేదికలను అధికారులు వివరించారు. ఈ సమావేశంలో జడ్పీ వైస్ చైర్మన్ టీ సత్యనారాయణ, మండల ప్రత్యేకాధికారి దుర్గాప్రసాద్, ఎంపీడీవో డీ రాజేందర్, ఎంఈవో పీ మహేశ్వర్‌రెడ్డి, సీడీపీవో ఉమారాణి, వైస్ ఎంపీపీ రాణి, కో ఆప్షన్ సభ్యులు చాంద్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తాం

- అదనపు కలెక్టర్ మోతీలాల్
- నస్పూర్‌లో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం పరిశీలన

దరఖాస్తును పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ మోతీలాల్

సీసీసీ నస్పూర్, డిసెంబర్ 30: ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా అర్హులందరికీ 5 గ్యారంటీల్లోని పథకాలు అందిస్తామని మంచిర్యాల అదనపు కలెక్టర్(రెవెన్యూ) సబావత్ మోతీలాల్ పేర్కొన్నారు. శనివారం నస్పూర్ మున్సిపాలిటీలోని 2, 14 వార్డుల్లో కొనసాగుతున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ గ్యారెంటీ పథకాలు అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేస్తామన్నారు. సెంటర్ల వద్ద దరఖాస్తు ఫారాలు ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తుదారులు ముందుగానే ఫారాలు నింపి కేంద్రాల్లోని కౌంటర్ల వద్ద అందజేయాలన్నారు. ప్రజల సౌకర్యార్థం సెంటర్ల వద్ద హెల్ప్‌డెస్క్ కౌంటర్లు, తాగునీరు, టెంట్లు, తదితర సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ప్రజలు దరఖాస్తు ఫారంతో పాటు ఆధార్ కార్డు, తెల్లరేషన్ కార్డు తప్పకుండా జతపరిచి, రసీదు తీసుకోవాలన్నారు. అర్హులైన లబ్ధిదారులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మూడో రోజూ దరఖాస్తుల వెల్లువ

మంచిర్యాలటౌన్, డిసెంబర్ 30: ప్రజాపాలన పేరుతో చేపట్టిన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం మూడోరోజూ కొనసాగింది. శనివారం మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిలోని 36 వార్డుల్లో దరఖాస్తులు స్వీకరించారు. 31వ తేదీన ఆదివారం కావడంతో పాటు జనవరి 1న కొత్త సంవత్సరం సందర్భంగా రెండు రోజులు సెలవులు వస్తున్నాయి. తిరిగి జనవరి 2న దరఖాస్తులు స్వీకరించనున్నారు.

6 గ్యారెంటీలు వంద రోజుల్లో అమలుచేస్తాం -ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు

దండేపల్లి, డిసెంబర్ 30 : అర్హులందరికీ ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు అన్నారు.దండేపల్లి మండల కేంద్రంలో శనివారం సాయంత్రం నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభకు హాజరైన ఆయన పలువురి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడారు. ప్రతి ఒక్కరూ ఆరు గ్యారెంటీలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మండలంలోని కర్ణపేట, కొత్తమామిడిపెల్లి, పాత మామిడిపెల్లి గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నరేందర్, డీపీవో వెంకటేశ్వర్లు, తహసిల్దార్ సంధ్యారాణి, ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, జడ్పీటీసీ గడ్డం నాగారాణి, మండల ప్రత్యేకాధికారి స్వామిరెడ్డి, ఎంపీడీవో మల్లేశ్, డిప్యూటీ తహసీల్దార్ విజయ, ఆర్ఐలు చంద్రమౌళి, భూమన్న, ఎంపీవో శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచులు చంద్రకళ, రాజేశ్వరి, గడ్డం రాజయ్య, శ్రీనివాస్, ఎంపీటీసీ ముత్యాల శ్రీనివాస్, వ్యవసాయాధికారి అంజిత్‌కుమార్, జీపీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

భీమారం, డిసెంబర్ 30 : దాంపూర్, ఎల్కేశ్వరం, ధర్మారంలో ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ విశ్వంబర్, పంచాయతీ కార్యదర్శులతో పాటు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి, డిసెంబర్ 30: ప్రజాపాలన దరఖాస్తులు జిరాక్స్ సెంటర్లు, ఇంటర్నెట్ సెంటర్ల నిర్వాహకులు విక్రయిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఇన్‌చార్జి మున్సిపల్ కమీషనర్ భుజంగరావు హెచ్చరించారు. బెల్లంపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో కౌంటర్ల వద్ద ఉచితంగానే దరఖాస్తు ఫారాలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

తాండూర్, డిసెంబర్ 30 : ప్రభుత్వ నుంచిసంక్షేమ పథకాలను పొందడానికి ప్రజలంతా ప్రజాపాలన కింద దరఖాస్తు చేసుకోవాలని డీఎల్పీవో ఫణిందర్ రావు అన్నారు. శనివారం మండలంలోని రేచిని, మాదారం త్రీ ఇంక్లైన్ గ్రామాల్లో నిర్వహించిన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో తహసీల్దార్ రోహిత్ దేశ్‌పాండే, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, రేచిని, మాదారం త్రీ ఇంక్లైన్ సర్పంచ్‌లు చింతపురి దుర్గుబాయి, గాజుల సుజాత, ఎంపీటీసీలు మొగిలి శంకర్, రెబ్బెన యశోద, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

నెన్నెల, డిసెంబర్ 30 : ప్రజా పాలన గ్రామ సభలో భాగంగా నెన్నెల, ఆవుడం గ్రామాల్లో దరఖాస్తుల స్వీకరణలో కార్యక్రమంలో ఎంపీపీ రమాదేవి, జడ్పీటీసీ శ్యామల, ప్రత్యేక అధికారి సిడాం దత్తు, తహసీల్దార్ ఇమ్రాన్, ఎంపీడీవో వరలక్ష్మి, ఎంపీవో శ్రీనివాస్, ఏపీవో నవీన్, ఏఈవో రాంచందర్, సర్పంచ్‌లు తోట సూజాత, చీర్ల సత్తమ్మ కార్యదర్శులు పాల్గొన్నారు.

కన్నెపల్లి, డిసెంబర్ 30 : కన్నెపల్లి మండల కేంద్రంలో తహసీల్దార్ దత్తు ప్రసాద్‌రావు, జన్కాపూర్ గ్రామంలో ఎంపీడీవో రాధాకిషన్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పుల్లూరి సురేఖ, వసంత, ఏవో శ్రీకాంత్, డీటీ గోవర్ధన్, ఆర్ఐ కిషన్‌రావు, ఉపసర్పంచ్ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు నర్సింగ రావు తదితరులు పాల్గొన్నారు.

వేమనపల్లి, డిసెంబర్ 30 : నీల్వాయిలో జడ్పీటీసీ ఆర్. స్వర్ణలత, తహసీల్దార్ సదానందం, ఎంపీడీవో లక్ష్మయ్య, ఎంపీటీసీ సంతోష్‌కుమార్, సర్పంచు గాలి మధు, కేతనపల్లిలో సర్పంచ్ ఆవులమారి దుర్గక్క దరఖాస్తులు స్వీకరించారు. ఎంపీవో బాపు రావు, డిప్యూటీ తహసీల్దార్ గోవింద్, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, ఏఈ దీక్షిత్, పంచాయతీ కార్యదర్శులు అంగన్‌వాడీలు, ఆశ కార్యకర్తలు , ప్రజలు పాల్గొన్నారు.


దండేపల్లిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు

హాజీపూర్, డిసెంబర్ 30 : బుద్ధిపల్లి, పెద్దంపేట, ముల్కల్ల, వేంపల్లిలో దరఖాస్తులను హాజీపూర్ తహసీల్దార్ సతీశ్‌కుమార్, ఎంపీడీవో అబ్దుల్ హై ప్రజల నుంచి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రవీందర్ రెడ్డి, హాజీపూర్ మండల డిప్యూటీ తహసీల్దార్ హరిత, ఎస్ఐ నరేశ్ కుమార్, ఏపీవో మల్లయ్య, ఏపీఎం శ్రీనివాస్‌గౌడ్, మండల వ్యవసాయ అధికారిణి మార్గం రజిత, విద్యుత్ శాఖ ఏఈ మహేందర్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఏఈ కామేశ్వర్ రెడ్డి, ఆర్ఐలు మంగ, ప్రభు, ఏఈవో కనకరాజు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ, పంచాయతీ కార్యదర్శులు, మండల నాయకులతో పాటు మండల అధికారులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

జన్నారం, డిసెంబర్ 30 : మండలంలోని జన్నారం, కలమడుగు, తపాలాపూర్, చింతగూడ గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఎంపీడీవో అరుణా రాణి, తహసీల్దార్ వేణగోపాల్, ఎంఈవో విజయ్ కుమార్, సర్పంచ్ గంగాధర్‌గౌడ్, ఎంపీటీసీ మహ్మద్ రియాజుద్దీన్, నైనాల వెంకటేశ్, కార్తిక్ రావు, ఆరే జ్యోతి పాల్గొన్నారు

లక్షెట్టిపేట, డిసెంబర్ 30: పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో పాత కొమ్ముగూడెంలో తహసీల్దార్ రాఘవేంద్రరావు, గ్రామాల సర్పంచ్‌లు, అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

చెన్నూర్ రూరల్, డిసెంబర్ 30: చెన్నూర్ మండలంలోని ఆస్నాద్, నాగాపూర్, లంబాడిపల్లి, లింగంపల్లిలో దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవో శ్రీనివాస్, వ్యవసాయ శాఖ అధికారి కవిత, ఏపీవో గంగా భవానీ, ఐకేపీ ఏపీఎం ప్రమీల, ట్రాన్‌కో ఏఈ భాస్కర్, ఏఈవోలు సాగర్, రాజశేఖర్, వనదేవి, దివ్య, సర్పంచులు అన్నల మానస, ఉప సర్పంచ్ నస్కూరి శ్రీనివాస్ , నాయకులు అన్నల తిరుపతి, ఇంగిలి రవి, ఇనగంటి వెంకటేశ్వర్ రావు, పలు శాఖ అధికారులు పాల్గొన్నారు.

జైపూర్, డిసెంబర్ 30 : మండలంలో పలు గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో తహసీల్దార్ రమేశ్ బాబు, ఎంపీడీవో సత్యనారాయణ, ఎంపీవో అనిల్, ఏపీవో బాలయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు అధికారులు పాల్గొన్నారు.

కాసిపేట, డిసెంబర్ 30 : కాసిపేట మండలంలోని పల్లంగూడ, తాటిగూడ, కొండాపూర్, కోనూర్‌లో నిర్వహించిన కార్యక్రమాల్లో స్పెషల్ ఆఫీసర్ గంగారాం, ఎంపీడీవో ఎంఏ అలీం, తహసీల్దార్ భోజన్న, సర్పంచ్‌లు దుస్స విజయ, ముత్యాల స్వప్న, ఎంపీటీసీ పర్వతి మల్లేశ్, ఆర్ఐ సులోచన, కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు డ్రంక్ అండ్‌డ్రైవ్ తనిఖీలు

బెల్లంపల్లిరూరల్,డిసెంబర్ 30: నూతన సంవత్సర వేడుకలను ప్రతీ ఒక్కరూ ఆనందంగా నిర్వహించుకోవాలని డిసెంబర్ 31 సాయంత్రం నుంచి జిల్లా వ్యాప్తంగా పోలీసుశాఖ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను నిర్వహిస్తున్నట్లు బెల్లంపల్లి ఏసీపీ పంతాటి సదయ్య శనివారం తెలిపారు. మద్యం తాగి, హెల్మెట్, లైసెన్స్ లేకుండా, ట్రిపుల్ రైడింగ్‌తో వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. డీజేలు పూర్తిగా నిషేధమని తెలిపారు. రాత్రి ఒంటిగంట సమయంలో బయట వాహనాల మీద తిరిగితే వాహనాలను సీజ్ చేస్తామన్నారు.

వేడుకలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

తాండూర్/గర్మిళ్ల/చెన్నూర్ రూరల్/సీసీసీ నస్పూర్/రామకృష్ణాపూర్, డిసెంబర్ 31 : నూతన సంవత్సర వేడుకలు, ప్రశాంతంగా నిర్వహించుకోవాలని తాండూర్ సీఐ కే శ్రీనివాస్‌రావు, చెన్నూర్ సీఐ వాసుదేవరావు, శ్రీరాంపూర్ సీఐ రమేశ్ బాబు, మంచిర్యాల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కే నరేశ్ కుమార్, రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్ ఎస్ఐలు వేర్వేరు ప్రకటనల్లో సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు, వాహనాల తనిఖీ నిర్వహిస్తామని తెలిపారు.

రాజీతో త్వరగా కేసుల పరిష్కారం

గర్మిళ్ల, డిసెంబర్ 30 : రాజీ చేసుకుంటే త్వరగా కేసులు పరిష్కారమయ్యే అవకాశం ఉంటుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు అన్నారు. జిల్లా కోర్టులో జాతీయ లోక్ అదాలత్‌ను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కేసులు పరిష్కరించారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ అర్పిత మారంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలపై అవగాహన

భీమారం, డిసెంబర్ 30 : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ఆరెపల్లిలో శనివారం లబ్ధిదారులకు, ప్రజలకు కేంద్ర జాయింట్ సెక్రటరీ మనోజ్ సేత్ అవగాహన కల్పించారు. భారత్ వికసిత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆయుష్మాన్, దీన్ దయాళ్, అంత్యోదయ యోజన, ఆవాస యోజన. జీవనజ్యోతి బీమాపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో శేషాద్రి, జిల్లా పశువైద్యాధికారి రమేశ్, లీడ్ బ్యాంక్ మేనేజర్ తిరుపతి, డీఎల్పీవో ప్రభాకర్ రావు, ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ విశ్వంభర్, పశువైద్యాధికారి రాకేశ్ శర్మ, ఐకేపీ ఏపీఎం త్రియంబకేశ్వర్, ఎస్బీఐ బ్యాంక్ మేనేజర్ ఎస్. ప్రతీక్ యాదవ్ తదితరులున్నారు.

పాఠశాల పరిశీలన

కోటపల్లి, డిసెంబర్ 30 : కోటపల్లి జడ్పీ సెకండరీ పాఠశాల, సర్వాయిపేట ప్రాథమిక పాఠశాలను జిల్లా సెక్టోరల్ అధికారులు చౌదరి, సత్యనారాయణ మూర్తి సందర్శించారు. తొలిమెట్టు, ఉన్నతి కార్యక్రమాల అమలు తీరును, తరగతి గది బోధన తీరును పరిశీలించారు. సీఆర్పీలు, ఐఈఆర్పీలు చేస్తున్న బడిబయటి పిల్లల సర్వేను పరిశీలించారు. కోటపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వంద శాతం హాజరు కలిగిన విద్యార్థులను సన్మానించి, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం కృష్ణ మూర్తి, సర్వాయిపేట హెచ్ఎం వారణాసి నాగేందర్, సీఆర్పీ సంపత్, ఐఈఆర్పీ కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

కన్నెపల్లి, డిసెంబర్ 30 : ఇటీవల కన్నెపల్లి మండలంలోని మెట్‌పల్లిలో మోర్ల భీమయ్య ఇల్లు ప్రమాదవశాత్తూ నిప్పంటుకుని దగ్ధమైంది. శనివారం మండల ఎంపీపీ సృజన కుటుంబాన్ని పరామర్శించారు. రూ. 5,500 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మండలంలోని యువత సేకరించిన రూ. 9,500, కన్నెపల్లి యూత్ ఆధ్వర్యంలో సేకరించిన 15,300లను మొత్తం రూ. 30,300 భీమయ్య కుటుంబానికి కాంగ్రెస్ నాయకుడు నర్సింగరావు చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రామాంజనేయ, మెట్‌పల్లి ఉపసర్పంచ్ మోర్లె సుధాకర్, నాయకులు శ్రీనివాస్, చంద్రయ్య తదితరులున్నారు.

జాతీయస్థాయి క్రీడాపోటీలకు సీవోఈ విద్యార్థి

బెల్లంపల్లిరూరల్, డిసెంబర్ 30:బెల్లంపల్లి సీవోఈలో 9వ తరగతి విద్యార్థి వేల్పుల రోహిత్ ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా, జోనల్, రాష్ట్ర స్థాయిలో జరిగిన బేస్‌బాల్ పోటీల్లో అత్యంత ప్రతిభ చూపి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఐనాల సైదులు శనివారం తెలిపారు. ఈ నెల 18 న వరంగల్ జిల్లా తొర్రూర్‌లో జరిగిన రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జట్టులో వేల్పుల రోహిత్ కీలకంగా ఆడి కాంస్య పతకం సాధించడం ఆనందంగా ఉందన్నారు. జనవరి 2 నుంచి 5 వరకు చత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్ జరగనున్న జాతీయస్థాయి పోటీల్లో రోహి